# పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ కార్యాలయము

రంగారెడ్డి జిల్లా

**లేఖ నెం. ఎ1/524/2014,** **తేది: 07.10.2014**

## కౌన్సిల్ ప్రత్యేక సమావేశము

**విషయము:–** పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ – ఆస్తి పన్ను – కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలటి/నగర పంచాయతీలలో ఆస్తి పన్ను విధింపు–పన్నురేటు నిర్ణయించుటగురించి – కౌన్సిలు వుద్దేశ్యము స్పష్టపరుచుట గురించి.

**సూచిక:–** శ్రీయుత కమిషనర్ మరియు సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ తెలంగాణగారి సర్క్యులరు ఆర్.ఒ.సి.నెం.226/2014యమ్1,తేది:23.09.2014

() () ()

పై విషయానుసారము తమరికి తెలియజేయునది ఏమనగా తేది:10.10.2014న ఉ॥11.00గం॥ లకు పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ కార్యాలయము నందు శ్రీయుత కమిషనర్ మరియు సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ వారి ఆదేశనుసారం కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలటి / నగర పంచాయతీలలో ఆస్తి పన్ను విధింపు గురించి. ఆస్తిపన్ను విధింపు ప్రతిపాదనలను పరిశీలించి కౌన్సిల్ తీర్మానమునకై కౌన్సిల్ ప్రత్యేక సమావేశము నిర్వహించుటకు గాను నిర్ణయించనైనది.

కావున ఇట్టి సమావేశానికి గౌరవ వైస్ చైర్ పర్సన్ మరియు గౌరవ సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరనైనది.

**చైర్ పర్సన్,**
**పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ**

**ఎజెండా అంశము:**

పురపాలక శాఖ కమీషనరు మరియు డైరెక్టరు వారి సర్క్యులరు ఆర్.ఒ.సి. నెం. 226/2014/ యమ్1, తేది: 23.09.2014 ద్వారా కొత్తగా ఏర్పాటు చేయబడిన మున్సిపాలటి/నగర పంచాయతీలలో ఆస్తిపన్ను విధింపు గురించి ఉత్తర్వులు జారీ చేయనైనది. పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ 22.03.2013 తేది నుంచి ఏర్పాటు చేయడమయినది. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షను 81 ప్రకారంప్రతి మున్సిపాల్/నగర పంచాయతీ కౌన్సిల్ తీర్మానము ద్వారా ఆస్తిపన్ను విధించవలసియున్నది. అట్టి ఆస్తిపన్ను విధించుటకు నిర్ణయము తీసుకొనిన తీర్మానములో ఆస్తిపన్ను రేటు, యే తేది నుంచి పన్ను విధించనున్నది నిర్ధారించవలయును.

2. ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షను 82(2) ప్రకారము కౌన్సిలు వారు భవనములు మరియు భూముల మీదఆస్తిపన్ను విధించుటకు మరియు వాటి సంవత్సరపు అద్దె విలువ మీద ఎంత శాతము ఆస్తిపన్ను విధించుటకుసంకల్పించినారో దిగువ విధముగా ప్రతిపాదించవలసియున్నది.

| **ఆస్తిపన్ను స్వభావము** | **గతంలో నిర్ణయించిన రేటు** | | **ప్రతిపాదించిన తగ్గింపు రేటు** | |
|---|---|---|---|---|
| | **నివాస భవనములు** | **నివాసేతర భవనములు** | **నివాస భవనములు** | **నివాసేతర భవనములు** |
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 10% | 16% | 8% | 16% |
| నీటి పన్ను | 4% | 5% | 01% | 02% |
| డ్రయినేజి పన్ను | 2% | 3% | 01% | 02% |
| స్కావెంజింగు పన్ను | 2% | 3% | 01% | 02% |
| లైటింగు పన్ను | 2% | 3% | 01% | 02% |
| | **20%** | **30%** | **12%** | **24%** |

3. వ్యవసాయ పనులకు ఉపయోగించని మరియు భవనములకు చుట్టుప్రక్కల లేని భూముల మీద (ఖాళీ స్థలములు) వాటి మూలధనములో దిగువ తెలిపిన శాతము ఆస్తిపన్ను విధించుట గురించి.

| **ఆస్తిపన్ను స్వభావము** | **మూలధనము విలువలో విధించబడు ఆస్తిపన్ను శాతము** |
|---|---|
| సాధారణ ప్రయోజనములకు పన్ను | 0.10% |
| నీటి పన్ను | 0.04% |

| | |
|---|---|
| డ్రయినేజి పన్ను | 0.02% |
| స్కావెంజింగు పన్ను | 0.02% |
| లైటింగు పన్ను | 0.02% |
| **మొత్తం** | **0.20%** |

పైన తెలిపిన ఆస్తిపన్నులు 1-4-2015వ తేది నుంచి విధించుట గురించి.

**(నోటు: ఒక రూపాయి ఆస్తిపన్నుకు 8 పైసలు గ్రంథాలయ సెస్సు వసూలు చేయవలయును)**

**చైర్ పర్సన్,**
**పెద్ద అంబర్‌పేట్ నగర పంచాయతీ**